




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 38 | కర్నూలు | ఆదివారం 02 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# భారత్ ఇప్పుడు ప్రపంచ కార్ఖానా



న్యూఢిల్లీ (శ్రీచక్ర) : భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. తన 'స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి' ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్‌క్లేవ్‌లోనే 'న్యూస్‌ఎక్స్ వరల్డ్' చానెల్‌ను ఆవిష్కరించడమైంది. 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు' అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, 'ప్రపంచ కార్ఖానా'గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. 'దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం' అని మోడీ చెప్పారు. భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. 'ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమోబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా మారుతోంది' అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు. దేశం సెమికండక్టర్లను, విమానవాహక నౌకలను తయారు చేస్తున్నదని, 'మఖానా', చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు. భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోందని ప్రధాని చెప్పారు. 'ప్రపంచానికి భద్రమైన, వ్యయనియంత్రిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి' అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

# పేదల జీవితాల్లో వెలుగులు రావాలి: చంద్రబాబు




అమరావతి:(శ్రీచక్ర) గత ఐదేళ్ల పాటు జనం ఎన్నో బాధలు పడ్డారని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇప్పుడు 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. చిత్తూరు జిల్లా రామానాయుడు పల్లెలో సిఎం మాట్లాడుతూ? దివ్యాంగుల పెన్షన్లు రూ. 6 వేలకు పెంచామని, 8 లక్షల మంది దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. కిడ్నీ, తలసేమియా రోగులకు రూ. 10 వేలు అందజేస్తున్నామని వెల్లడించారు. ఏసి గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు కష్టాలు తెలియవని, క్షేత్ర స్థాయిలోనే తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయని తెలిపారు. పెన్షన్లు ఇంటికే వెళ్లి ఇవ్వాలని అధికారులకు చెప్పామని స్పష్టం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలని.. అదే తన ఆకాంక్షించారు. గత ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని వైసిపి మీద మండిపడ్డారు. ప్రజలు అన్నీ తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకు వచ్చారని, గత ఐదేళ్లు చేసిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# విలువల రాజకీయం పవన్ కళ్యాణ్ లక్ష్యం

**14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ**

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

అమరావతి,మార్చి1(శ్రీచక్ర ):ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జనసేన పార్టీ రాష్ట్రానికి భవిష్యత్ అని ప్రజలు అనుకునే విధంగా సభ నిర్వహించాలి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారు.. పవన్ వస్తున్నారంటే జనాలను తరలించాల్సిన అవసరం లేదు.. జనసేనలో చాలా మంది పదవులు కోసం ఆశిస్తున్నారు.. పదవులు కోసమే ప్రయాణం చేయకూడదు అని మంత్రి మనోహర్ సూచించారు. ఇక, జనసేన తరపున ఇంత మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలుగా ఉంటారని అనుకోలేదు అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పండగ వాతావరణంలో గర్వంగా సభ జరుపుకోవాలి.. పవన్ డిప్యూటీ సీఎం హోదాలో నిర్వహిస్తున్న సభను సక్సెస్ చేయాలి అని సూచించారు. అలాగే, అధికారం దుర్వినియోగం చేసి వ్యవస్థలను వారి స్వార్థం కోసం వాడుకున్న వాళ్ళని చట్టం శిక్షిస్తుందన్నారు. మంత్రి క్షేత్రస్థాయిలో ఇబ్బంది పడ్డ వారు ఇచ్చిన కంప్లైంట్ పై ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుంది.. రాబోయే రోజుల్లో కచ్చితంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని మంత్రి మనోహర్ హెచ్చరించారు





# సచివాలయాల ఉద్యోగులకు గుడ్‌న్యూస్



అమరావతి(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సచివాలయాల హేతుబద్ధీకరణ ప్రారంభమైంది. ఏపీ సేవ పోర్టల్‌లో క్లస్టర్ల ఏర్పాటు, సచివాలయ అనుసంధానం చేయనున్నారు. ఈ మేరకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు ఏపీ ప్రభుత్వం అధికారాలను అప్పగించింది. ప్రతీ క్లస్టర్ పరిధిలో రెండు నుంచి మూడు సచివాలయాలు ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సచివాలయాల సిబ్బందిని మూడు కేటగిరీలుగా విభజన చేసింది. కాగా.. జనాభా ప్రాతిపదికగా గ్రామ, వార్డు సచివాలయాలను హేతుబద్ధీకరించనున్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటైన ఈ వ్యవస్థను గాడిన పెట్టడంతోపాటు పని భారం, జనాభా సంఖ్యను పరిగణనలోకి తీసుకుని సిబ్బందిని సర్దుబాటు చేస్తారు. దీనికి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఆయా జిల్లాలో జనాభా సంఖ్య మేరకు సచివాలయాలకు సిబ్బందిని కేటాయిస్తారు. మిగులు సిబ్బందిని సంబంధిత శాఖలకు పంపిస్తారు. హేతుబద్ధీకరణ చేసే క్రమంలో 2,500 కంటే తక్కువ జనాభా ఉన్న సచివాలయాల్లో ఆరుగురు, 2,500 నుంచి 3,500 మధ్య ఉన్న సచివాలయాల్లో ఏడుగురు, 3,500 మంది కంటే ఎక్కువ ఉన్న సచివాలయాల్లో ఎనిమిది మంది సిబ్బంది ఉంటారు. ఈ మేరకు మండలాల వారీగా కసరత్తు జరుగుతోంది. సగటున ఒక సచివాలయం పరిధిలో నాలుగువేల కంటే ఎక్కువ జనాభా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. మూడు కేటగిరీలుగా విభజించి సిబ్బందిని హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. హేతుబద్ధీకరణ తర్వాత పంచాయతీ కార్యదర్శి/ వార్డు అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులను గ్రామ/వార్డు హెడ్‌గా పిలుస్తారు. సచివాలయాలపై పర్యవేక్షణకు మండల, జిల్లాస్థాయిలో వేర్వేరుగా కార్యాలయాలు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమిస్తారు.


# రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం

**మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో మంత్రి నారా లోకేష్**






కర్నూలు, మార్చి 1(శ్రీచక్ర): కర్నూలు రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో మంత్రి పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 6వ తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర రోజును పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ రాఘవేంద్రస్వామి. రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలి. ఇందుకోసం అహర్నిశలు కృషిచేస్తాం. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం. వర్షాలు బాగా కురవాలని కోరుకుంటున్నాను. ప్రజలు, దేవుని ఆశీస్సులు మాకు ఉండాలని అన్నారు. పట్టాభిషేక మహోత్సవం అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వారు మంత్రి లోకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు. ×రథోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్‌పట్టాభిషేక మహోత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, అశేష భక్త జనసందోహం మధ్య రథాన్ని లాగారు. శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నేతలకు హోంమంత్రి అనిత స్ట్రాంగ్ వార్నింగ్

అనంతపురం , మార్చి 1(శ్రీచక్ర) : వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమిలో అంతర్యుద్ధం లేదని.. వైసీపీలో అంతర్యుద్ధం రాకుండా ఆ పార్టీ నాయకులు చూసుకోవాలని హితవుపలికారు. నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటే కుదరదని... ఇక్కడ ఉన్నది వైసీపీ ప్రభుత్వం కాదు.. ఎన్డీయే ప్రభుత్వమన్నారు. వాక్ స్వాతంత్ర్యం ఇచ్చారు కదా అని ఏది పడితే అది మాట్లాడం కుదరదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. రెడ్ బుక్ ప్రకారం తాము ముందుకెళ్తే వైసీపీ నేతలెవరూ రోడ్లపై తిరగలేరంటూ వార్నింగ్ ఇచ్చారు. పోసాని కృష్ణ మురళిపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయని తెలిపారు. కక్షపూరిత రాజకీయాలు చేయడం లేదని.. అలా అని తప్పు చేసిన వాళ్ళని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చేసిన తప్పుకు శిక్ష నుంచి తప్పించుకోలేరని తేల్చిచెప్పారు. పోసానికి స్క్రిప్ట్ ఎవరిచ్చినా.... అనుభవించేది రాజానే అని అన్నారు. పోలీస్ శాఖలో 900 కోట్లు గత అయిదేళ్లలో బకాయి పెట్టారని.. అవన్నీ తాము తీరుస్తున్నామన్నారు. ఇంతవరకు ఏపీకీ అప్పా లేదని... గ్రేహౌండ్స్ బెటాలియన్ లేదని చెప్పారు.



త్వరలో అప్పాకు భూమి పూజ చేస్తామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. కాగా.. కూటమి ప్రభుత్వంలో అంతర్యుద్ధం మొదలైందంటూ వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గోరంట్ల మాధవ్‌పై టీడీపీ, జనసేన పార్టీలు సీరియస్ అయ్యాయి. మాధవ్ చేసిన వ్యాఖ్యలపై అనంతపురం ఎస్పీకి ఫిర్యాదు చేశారు రెండు పార్టీల నేతలు. గోరంట్ల వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు

# సంపాదకీయం

## అంతులేని ఆన్ లైన్ మోసాలు

2024లో ఆన్‌లైన్ మోసాలు భయానకంగా పెరిగాయి. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిని స్కామర్లు దుర్వినియోగం చేస్తూ, నకిలీ ఖాతాలు, హానికరమైన లింకులు, ఏఐ ఆధారిత సాంకేతికతలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు నమోదవుతున్నాయి. 2024 తొలి భాగంలోనే భారత్‌లో రూ. 11,000 కోట్లకు పైగా నష్టం సంభవించినట్టు అంచనా. రోజు కు 6,000 ఫిర్యాదులు 'నేషనల్ సైబర్ క్రైమ్' పోర్టల్‌లో నమోదవుతుండగా, అంతర్జాతీయంగా ఈ న ష్టం రూ. 85.49 లక్షల కోట్లకు చేరుకుంది. ఏఐ ఆధారిత మోసాల పెరుగుదలతో డీప్‌ఫేక్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ ఫిషింగ్ పద్ధతులు వాళ్ల దుర్మార్గాలను మరింత ప్రమాదకరంగా మార్చాయి. సోషల్ మీడి యా వేదికలు స్కామర్లకు ప్రధాన కేంద్రాలుగా మా రాయి. పెట్టుబడి మోసాలు, ఉద్యోగ మోసాలు, డిజిటల్ లోన్ యాప్ మోసాలు వంటివి బలహీన వర్గా లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. గూగుల్ యాడ్స్, ఫేస్బుక్ మార్కెట్ ప్లేస్ వంటి వేదికలు సైబ ర్ నేరగాళ్లకు అవకాశంగా మారాయి. దీనిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం గూగుల్, మెటా వం టి టెక్ దిగ్గజాలతో కలిసి కఠిన చర్యలు చేపడుతున్న ది. 'నేషనల్ సైబర్ క్రైమ్' థ్రెట్ అనలిటికల్ యూని ట్ వారు బ్యాంకులు, పోలీసులతో కలిసి ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్స్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా 5.75 లక్షలమంది బాధితులకు రూ. 16 బిలియన్ల మేర నష్టపరిహారం అందినట్టు సమాచారం. సైబర్ మోసాల బారినపడకుండా ఉండేం దుకు అనుమానాస్పద లావాదేవీలను ధృవీకరించడం, నకిలీ సందేశాలను క్రాస్‌చెక్ చేయడం, సోష ల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదనే జా గ్రత్తలు తీసుకోవడం ప్రజలకు అవసరం. మోసానికి గురైతే వెంటనే బ్యాంకులు, పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వ నియంత్రణ, టెక్ సంస్థల చర్యలు, ప్రజల అప్రమత్తత కీలకం అని అందరం గుర్తించాలి. ఇటువంటి మోసాలను వాట్సాప్ నంబర్ ట్రేస్ చేయడం ద్వారా కనిపెట్టవచ్చని పేరు వెల్లడి చేయడానికి ఇష్టపడని ఒక పోలీసు అధికారి వివరించారు. ఆయన గతంలో సీఐడీ సైబర్ క్రైమ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా పని చేశారు. ఇలాంటి కేసుల్లో సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌కు ఒక నోటీసు ఇచ్చి వివరాలను సేకరించవచ్చని చెప్పారు. అయితే, బాధితులు పోగొట్టుకున్న సొమ్ము రూ. 50,000 ఉంటే దానిని కనిపెట్టేందుకు పోలీసులకయ్యే ఖర్చు సుమారు రూ. 10 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. తోడు, నేరాలు చోటు చేసుకుంటున్న స్థాయిలో సిబ్బంది ఉండరు. దాంతో, తక్కువ మొత్తం ఉన్న కేసుల పై దృష్టి సారించి విచారణ చేసేందుకు జాప్యం జరగడం లేదా అలసత్వం చోటు చేసుకోవడమో జరుగుతుంది" అని వివరించారు. ఈ వెబ్ సైట్లు నిర్వహిస్తున్న వారు ప్రధానంగా నేరం చోటు చేసుకున్న ఊర్లోనో, రాష్ట్రంలోనో ఉండరు. పక్క రాష్ట్రాలు, లేదా కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటారు. వారిని ట్రేస్ చేసిన తర్వాత చివరకు వారు ఎవరో నియమించిన సిబ్బంది అని తేలుతుంది. అసలు నేరస్తులను కనిపెట్టి పట్టుకోవడానికి చాలా సమయం పడుతుంది" అని చెప్పారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులు డబ్బు అడిగినప్పుడు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఉంటే మోసానికి గురికాకుండా ఉండవచ్చని చెప్పారు. ఇటీవల హైదరాబాద్‌లో "మీ కంపెనీ నుంచి డబ్బును దొంగిలించింది నేనే, నాకు సహకరించిన వారిని విడుదల చేస్తే మీ డబ్బును వాపసు చేస్తా" అంటూ హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థకు ఒక సైబర్ నేరస్తుడు మెయిల్ పంపారు. భువనేశ్వర్ కేంద్రంగా ఈ నేరం జరిగినట్లు పోలీసులు తెలిపినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇలాంటి రక రకాల పర్సనల్, బిజినెస్, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెబుతూ జరిగే ఫ్రాడ్‌లు వార్తల్లో కనిపిస్తూనే ఉంది. కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత టెక్నాలజీ వాడకం పెరిగింది. నిత్యావసర వస్తువుల నుంచి ఇళ్ల కొనుగోలు వరకూ అన్నీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్‌లు జరుగుతున్నాయి. మొబైల్ యాప్స్ వాడకం పెరిగింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అందించిన డేటా ప్రకారం భారతదేశంలో 2020లో 50,035 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఇది 2019 కంటే, 12 శాతం ఎక్కువ. టెక్నాలజీ వాడకంతో పాటు మోసాల సంఖ్య కూడా పెరిగిందని ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి చెప్పారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజీలు లేదా లింక్ పంపించి ఆ లింక్ క్లిక్ చేయమని అడుగుతారు. లింక్ పై క్లిక్ చేసిన తర్వాత రిజిస్టర్ చేయమని అడుగుతుంది. కొన్నిసార్లు లింక్ క్లిక్ చేసిన తర్వాత ఓటీపీ ఎంటర్ చేయమని అడిగి దాని ద్వారా అకౌంట్‌లో డబ్బులను దొంగిలిస్తారని చెప్పారు. మొబైల్ ఎస్ఎంఎస్‌ల ద్వారా అపరిచితుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదని ప్రొఫెసర్ వల్లీ కుమారి సూచించారు. సాధారణంగా ప్రముఖుల అకౌంట్లను టార్గెట్ చేసి ఇలాంటి పనులకు పాల్పడుతూ ఉంటారని ఆమె చెప్పారు. ఒకామెకు ఒక సంస్థలో ప్రాజెక్ట్ లీడ్‌గా ఉద్యోగం వచ్చిందని చెబుతూ, అందు కోసం నౌకరీ.కామ్ వెబ్ సైటు ద్వారా రిజిస్టర్ చేసుకుని వివరాలను పొందుపరచాలని కోరారు. అయితే, ఈ వెబ్‌సైటులో లాగ్ ఇన్ అయినప్పుడు హెచ్టీటీపీఎస్ తో ఉండటంతో ఆ వెబ్ సైట్ నమ్మశక్యమైందేనని ఆమె అనుకున్నారు. కానీ, అందులోంచి వేరే లింక్ క్లిక్ చేసినప్పుడు వెళ్లిన వెబ్ సైటు హెచ్టీటీపీఎస్ లేకపోవడంతో, అక్కడ ఆమెను ఓటీపీ అడగడం, ఎంటర్ చేయడంతో అకౌంట్లో డబ్బులన్నీ పోగొట్టుకున్నారు. ఇలాంటి వెబ్ సైట్లు చూసినప్పుడు లో వెబ్‌సైట్ పేరు, యూఆర్ఎల్ బాక్స్‌లో లాక్ సింబల్ తో పాటు హెచ్టీటీపీఎస్ అని ఉంటే ఆ వెబ్‌సైట్ వెరిఫై అయిందని అర్థం" అని ప్రొఫెసర్ వల్లీ కుమార్ వివరించారు.

# పాపం.. పోసాని

### నోరు ఎత్తని సినీ ప్రముఖులు



విజయవాడ, హైదరాబాద్, మార్చి 1, దక్షిణాదిన రాజకీయాలు సినిమాలు ఒకటిగా కలిసిపోయి చాలా దశాబ్దాలే దాటింది. సినిమాల నుండి వచ్చిన ఎంజీఆర్ ఎన్టీఆర్ జయలలిత పవన్ కళ్యాణ్ వంటి వారు ఉన్నత పదవులు అధిరోహించారు. ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులైన వాళ్ళు అయితే చాలామందే ఉన్నారు. జనాల్లో సినిమా వాళ్ళకు ఉండే క్రేజ్ వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ రాజకీయంగా తమకు ఉపయోగపడుతుందని పార్టీలు సినీ రంగంతో వీలైనంత దగ్గరగా ఉండే ప్రయత్నం చేస్తాయి. కాంగ్రెస్ బిజెపి లాంటి జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు ఎవరు దీనికి అతీతులు కాదు. అయితే ఈ విషయంలో వైసిపి పూర్తిగా వెనకబడిందనే చెప్పాలి. వైసిపి మద్దతుదారుడుగా ఉన్న పోసాని కృష్ణ మురళి అరెస్టు అయితే కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా టాలీవుడ్ నుంచి స్పందించలేదు. నిన్న మొన్నటి వరకు అధికారం లో పార్టీకి ఇలాంటి దుస్థితి ఏర్పడడం వెనక స్వయంకృతాపరాధాలే ఉన్న ఎక్కువ ఉన్నాయనే చర్చ నడుస్తుంది. ముఖ్యంగా టాలీవుడ్ కోణం లో వైసిపి ఒంటరి అయిపోయిందన్న వాదన బలపడుతోంది స్వయంగా సినిమా నుండి వచ్చిన ఎన్టీఆర్ పెట్టిన పార్టీ కావడం టాలీవుడ్ తో ఆద్యంతం మంచి రిలేషన్ మెయింటైన్ చేయడం టిడిపికి స్వతహాగా కలిసివచ్చే బలాలు. సామాజిక వర్గం పరంగా టిడిపి అప్రోచ్ పరంగా టాలీవుడ్ లో టిడిపి కి సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. ఎంత ఎలా అంటే 2019 ఎన్నికల తర్వాత పూర్తిగా కుదలైపోయింది టిడిపి అనే ప్రచారం జరుగుతున్న సమయంలోనూ కొంతమంది టాలీవుడ్ పెద్దలు స్టార్లు టిడిపి వెంటే ఉన్నారు. అశ్విని దత్ మురళీమోహన్ లాంటి బడా ప్రొడ్యూసర్లు స్వయంగా టిడిపి పార్టీ సభ్యులు. రాఘవేంద్రరావు, బోయపాటి లాంటి వాళ్ళు అయితే టిడిపి కోసం పని చేసిన చరిత్ర కలిగిన వాళ్లు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు చాలామంది ఆయనకు మద్దతుగా మాట్లాడిన వాళ్లే ఉన్నారు. ఎన్టీఆర్ తనయుడు టాలీవుడ్ టాప్ స్టార్ లలో ఒకరైన నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు టాలీవుడ్ లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న మెగా ఫ్యామిలీ నుండి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిరంజీవి మొదలుకొని మొత్తం మెగా ఫ్యామిలీ లో హీరోలు అందరూ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు నైతిక మద్దతు ఇస్తున్నారు. పవన్ పిలిస్తే జనసేన వైపు రావడానికి టాలీవుడ్ లో కొంతమంది రెడీగా ఉన్నట్టు ఇంటర్వ్యూలో చెబుతూ ఉంటారు. టాలీవుడ్ నిర్మాత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రస్తుతం జనసేనలో చాలా యాక్టివ్ గా ఉన్నారు. అల్లు అర్జున్ తో ఫ్యామిలీకి విభేదాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతున్న బహిరంగంగా రెండు కుటుంబాల హీరోలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న సంఘటనలు ఎప్పుడు ఎదురు కాలేదు. రాజీవ్ గాంధీ రిక్వెస్ట్ రాజకీయాల్లోకి వచ్చిన సూపర్ స్టార్ కృష్ణ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్కు బలమైన సపోర్టుగా నిలిచారు. ఇప్పటికీ పాతకాలం ఆర్టిస్టుల్లో కాంగ్రెస్ సానుభూతిపరులు ఉన్నారు. వైయస్సార్ బతికున్నప్పుడు జయసుధ ప్రజారాజ్యం విలీనమైన తర్వాత చిరంజీవి కాంగ్రెస్ లోనే కొంతకాలం కొనసాగారు. బిజెపిలోనూ సినిమా స్టార్లు బాగానే ఉన్నారు. అయితే ఈ సంఖ్య నార్తులో ఎక్కువ. తెలుగు రాజకీయాల్లోనూ గతంలో కోట శ్రీనివాసరావు లాంటివాళ్లు బిజెపి తరఫున ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరి సైతం సినీ కుటుంబం నుంచి వచ్చినవారే. డైరెక్ట్ గా బీజేపీలో చేరకపోయినా సైదాంతిక పరంగా ఆ పార్టీకి మద్దతు ఇచ్చే సినీ ప్రముఖులు సినీ రంగంలో బాగానే ఉన్నారు. మొదటినుంచి వైసిపి సినీ ప్రముఖులనాకట్టుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. రాజశేఖర్ జీవిత లాంటి వాళ్ళు మొదట్లో వైసీపీలో చేరినా చాలా తొందరగానే బయటికి వచ్చేసారు. అక్కడి వ్యవహారాలు తమకు సూట్ కావని బహిరంగంగానే ప్రకటన ఇచ్చారు. 2019 ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన మంచు మోహన్ బాబు కూడా కొద్ది కాలానికి దూరం అయిపోయారు. ఇక సినిమా ఇండస్ట్రీ పై జగన్ ప్రభుత్వం అధికారం చెలాయించాలని చూసిందనే విమర్శలు టాలీవుడ్ నుంచి వినబడతాయి. చిరంజీవి, ప్రభాస్, మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లను తన ఇంటి ముందు నడిపించి అవమానించారని ఒక వర్గం ఆరోపిస్తూ ఉంటుంది. సినీ నటుడు పృథ్వి కి ఎస్వీబీసీ చైర్మన్గా పదవి ఇచ్చినా ఆయన ఆరోపణలు ఎదుర్కొని బయటకు వచ్చేసారు. తనపై వైసీపీలో కుట్ర జరిగిందనేది ఆయన వెర్షన్. ప్రస్తుతం జనసేనలో ఆయన కొనసాగుతున్నారు. ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ఆలీ 2024 ఫలితాలు తర్వాత జగన్ కి బై బై చెప్పేశారు. పార్టీలో చేరకపోయినా మద్దతు దారుడు గా కొనసాగిన పోసాని కూడా ప్రత్యక్ష రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్టు ఎన్నికల తర్వాత ప్రకటించారు. అప్పట్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబు లోకేషన్ లపై తీవ్రమైన పదజాలంతో ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఆయన అరెస్టు అయ్యేలా చేశాయి. కానీ విచిత్రంగా టాలీవుడ్ నుంచి ఆయనకు మద్దతుగా ఒక్కరంటే ఒక్కరు కూడా బయటకు వచ్చి మాట్లాడింది లేదు. పోసాని మాట ఎలా ఉన్నా అసలు వైసీపీ పార్టీనే టాలీవుడ్ నుంచి మద్దతు కోల్పోయిందనేది విశ్లేషకులు చెబుతున్న మాట. జగన్ ఫోటో తోటే ఎన్నికల్లో గెలుస్తాం తప్ప వేరే ఎట్రాక్షన్ స్టార్ పవర్ అవసరం లేదంటూ గతంలో వైసీపీ కీలక నేతలు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని టాలీవుడ్కు దూరం చేశాయని సినీ రంగ ప్రముఖులు చెబుతూ ఉంటారు. ప్రస్తుతం యాంకర్ శ్యామల లాంటి ఒకరిద్దరు మాత్రం వైసీపీతో ఉన్నా ముందు వరుసలో ఉండే స్టార్లెవరూ వైసిపి లో లేరు. నందమూరి, మెగా ఫ్యామిలీ లకు సొంత పార్టీలు ఉన్నాయనుకున్నా ప్రభాస్ మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లైతే రాజకీయాల వాసనే దగ్గరకు రానివ్వరు. స్టార్ల విషయం పక్కన పెట్టి ఇతర ప్రముఖులు వైసిపి వైపు రావడానికి అక్కడి ఉన్న పరిస్థితులు అడ్డుపడుతున్నాయి అన్నది అంతర్గత సమాచారం. సినిమా వాళ్ళతో కలిసి ముందుకు వెళ్లడానికి అనువుగా ఉండాల్సిన సమన్వయం వైసీపీలో లేదనేది ఎక్కువగా వినబడుతున్న మాట. మరి వైసీపీ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకుంటారు లేదో చూడాలి.

# జగన్ పై కోర్టుకు విజయమ్మ...



హైదరాబాద్, మార్చి 1, (న్యూస్ పల్స్) వైఎస్ జగన్మోహన్ రెడ్డికిమరో షాక్ తగిలింది. రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వ్యవహారంలో మరో భారీ ట్విస్ట్. పల్నాడు జిల్లాలోని వివాదాస్పద సరస్వతీ పవర్ వాటాలకు సంబంధించి గతంలో వైయస్ జగన్ హైదరాబాదులోని జాతీయ కంపెనీల లా ట్రిబ్యునల్ లో దాఖలు చేసిన పిటిషన్ పై స్పందించిన తల్లి వైయస్ విజయమ్మ తాజాగా షాక్ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన భార్య భారతికి ఇది ఇబ్బందికరమే. ఈ వివాదంలో షర్మిలకు ఊరట దక్కే విధంగా విజయమ్మ కోర్టులో తన అభిప్రాయాన్ని చెప్పేశారు. షర్మిలకు ఇది ఉపశమనం కలిగించే విషయం. తాజాగా జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తన అభిప్రాయాన్ని చెప్పారు విజయమ్మ సరస్వతీ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల కొనుగోలు, గిఫ్ట్ డిడ్ ద్వారా వచ్చిన వాటాలన్నీ గతంలో తన పేరు పైనే బదలాయించినట్లు విజయమ్మ కోర్టుకు తెలిపారు. అందుకే సరస్వతీ పవర్ వాటాలపై ఉన్న అన్ని హక్కులు తనకే ఉన్నాయని చెప్పుకొచ్చారు. 99.75% వాటాలు తన పేరుతోనే ఉన్నాయని.. జగన్ తో పాటు భారతీయులకు వాటాలు లేవని తేల్చి చెప్పేశారు. దీంతో ఇది జగన్మోహన్ రెడ్డికి షాప్ ఇచ్చే అంశమే. తన కుమార్తె షర్మిల తో ఉన్న రాజకీయ వివాదాల కారణంగానే అన్యాయంగా తల్లినైన తనను కోర్టులో నిలబెట్టారని విజయమ్మ వాపోయారు. వాటాల బదలాయింపు అక్రమం అంటూ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే పిటిషన్లు కొట్టేసి.. తప్పుడు మార్గంలో ఆలోచించిన వారికి భారీ పెనాల్టీ విధించాలని కోర్టుకు విజయం కోరడం విశేషం. 2021లో సరస్వతీ పవర్ లోని 46.71 లక్షల వాటాలను సండూర్ కంపెనీ, 71.50 లక్షల వాటాలను క్లాసిక్ రియాలిటీ కలిపి మొత్తం.. 1.21 కోట్ల వాటాలను తనకు విక్రయించిన విషయాన్ని గుర్తు చేశారు విజయమ్మ. అలాగే జగన్ 74.26 లక్షల వాటాలు, భారతి 40.50 లక్షల వాటాలు తనకు గిఫ్ట్ డిడ్ కింద బదిలీ చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. దీని ప్రకారం గ తేడాది 14న తనకు వాటాలు బదిలీ అయ్యాయని చెప్పారు. దీనిని సరస్వతి పవర్ బోర్డ్ కూడా ఆమోదించి తనను సభ్యురాలిని చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కాబట్టి కంపెనీలో 99.75% వాటా ఉన్న తనను కుటుంబ కారణాలతో ప్రశ్నించడం కుదరదని కోర్టు ముందు తేల్చి చెప్పారు. కుమారుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో విజయమ్మ రాజీ పడినట్లు వార్తలు వచ్చాయి. పిల్లలిద్దరి మధ్య సర్దుబాటు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు కూడా ప్రచారం నడిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విజయమ్మ తిరిగి యాక్టివ్ అవుతారని కూడా టాక్ నడిచింది. కానీ ఆమె కోర్టును సంప్రదించడంతో అటువంటిదంతా ప్రచారం అని తేలిపోయింది. కుమార్తె షర్మిల వైపే నని స్పష్టత వచ్చింది.

## ఆర్థికంగా వెనుకబడిన, పేదరికంతో సతమతమవుతున్న టైలర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

### హౌసింగ్ స్కీమ్ లో గృహాలు మంజూరు చేయాలి

అనకాపల్లి జిల్లా, నేటి సమాజంలో ట్రైలర్ ప్రాధాన్యత పూర్వ కాలంగా ఎంతో విశిష్టమైనది. అలాంటి టైలర్ వృత్తిని చేస్తూ ఆర్థికంగా సతమతమవుతున్న, పేదరికంలో ఉన్న దీన స్థితిలో ఉన్న ట్రైలర్లు (దర్జీలు) అందరిని ప్రభుత్వం ఆదుకోవాలి. దీన స్థితిలో ఉన్నవారిని మాత్రమే ప్రభుత్వం ఆదుకోవాలి. అందరిని కాదు. ఆర్థిక స్తోమత బాగా ఉన్నప్పటికీ ఎవరైనా మా పరిస్థితి బాగా లేదని దీన స్థితిలో ఉన్నట్లు ప్రభుత్వాన్ని మోసం చేయాలని, లబ్ధి పొందాలని ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకోవాలని, టైలర్ వృత్తి కొనసాగిస్తూ నిజంగా ఇబ్బందులు ఎవరైతే పడుతున్నారో, ఎవరైతే దీన స్థితిలో, పేదరికంలో ఉండి టైలర్ వృత్తి చేస్తున్నారో అలాంటి వారందరిని, ప్రభుత్వం అదుకోవాలని, కమ్మరిల్లు, పెంకుటిల్లు లో నివాసం ఉంటున్న టైలర్ లు అందరికీ ప్రభుత్వం హౌసింగ్ స్కీమ్ లో గృహాల మంజూరు చేయాలని, గృహాలు నిర్మించాలని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న టైలర్ లకు (దర్జీలకు) ప్రభుత్వం వైద్యం అందించేందుకు ఆమోదయోగ్యంగా ఉండాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలనిసామాజికవేత్త బొడ్డేడ జగ్గఅప్పారావు ప్రభుత్వాన్ని కోరారు.

## ఈ నెల పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ

### ఏర్పాట్లపై పార్టీ విస్తృత స్థాయి సమావేశం

కాకినాడ, ఈనెల 14వ తేదీన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై సభ నిర్వహణ ఏర్పాట్లు గురించి ముఖ్యమైన నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాలను అనుసరించి ఈ సభను ప్రజాహితంగా నిర్వహిస్తామన్నారు. ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ ఒకపక్క ప్రభుత్వాన్ని ఐక్యం చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పార్టీ నిర్మాణంపై జనసేనాని పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం ఈ సభలో చేస్తారని చెప్పారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఈ సభ విజయవంతానికి కార్యకర్తలు అంతా కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ సభ ఆవిర్భావ పత్రికను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందులు దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ లో వివిధ నియోజకవర్గల నుండి వచ్చిన జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

### శనివారం మధ్యాహ్నానికి 91 శాతం దాటిన పెన్షన్ పంపిణి

తిరుపతి, కూటమి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటింది. వాలంటీర్లు లేకుండానే పింఛన్ పంపిణీ ఒక్క రోజులో మధ్యాహ్నం నాటికి 91 శాతం దాటింది. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలయింది. పంపిణీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కల్లు గీత కార్మికునికి పెన్షన్ అందజేశారు. వారి పరిస్థితి చూసి, ఇద్దరు మనవరాళ్లు రక్షిత, హేమ, ఒక్కొక్కరికి రెండు లక్షలు చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి, మిషన్ వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ. 4వేలు చొప్పున ఇద్దరూ ఆడపిల్లలకు మొత్తం రూ. 8 వేలు, 18 సంవత్సరాలు నిండే వరకు వారికి అందించేలా ఆదేశాలు జారీ చేశారు

# దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధికై రూ. 4332 వేల కోట్ల బడ్జెట్ కేటాయించినందుకు ఎన్డీఏ కూటమి కి కృతజ్ఞతలు.!

### – రాష్ట్ర డిఈఎఫ్ ఱ జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు

ఎమ్మిగనూరు మార్చి 1 రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు, జిల్లా జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ నిన్నటి రోజున ఈ అధికారిక రాష్ట్ర ప్రజా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శాసనసభలో మా దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధికై, మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో మా "దివ్యాంగుల సంక్షేమ శాఖ" కు రూ. 4332 వేల కోట్లు కేటాయించిందని ఇందుకు మా దివ్యాంగుల సమాజం తరపున ఈ అధికారిక రాష్ట్ర ప్రజా ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో మా దివ్యాంగులు ఇటువంటి బడ్జెట్ కేటాయింపుకు నోచుకోక చాలా దయనీయ దారుణ పరిస్థితులకు గురయ్యారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ బడ్జెట్ ఎంతో మంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపుతుందని, ఈ బడ్జెట్ తో మా దివ్యాంగులు విద్య, ఉపాధి, సహాయ పరికరాల ఎంపిక, పునరావాసం సంక్షేమ స్వావలంబన దిశగా తదితర అడుగులు వేస్తుందని తెలిపారు, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్డీఏ కూటమి భాగస్వాములైన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి పురంధేశ్వరి గారికి, తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఐటి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముమ్మందు ఈ ప్రభుత్వం మా దివ్యాంగులకు సంబంధించినటువంటి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, కార్పొరేషన్ రుణాలు, ఇంటి పట్టాలు పంపిణీ మొదలైన మరిన్ని పథకాలను చేరువ చేసి అమలు చేస్తే మా దివ్యాంగుల సమాజం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. ఈరన్న, కార్యవర్గ సభ్యులు వి నర్సింహులు, శాకం వెంకటేశ్వర్లు, ఎం. రామకృష్ణ, ఈ. రాజశేఖర గౌడ్, ఈరన్న గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ ను కలిసి వరంగల్ ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు శనివారం కలిసారు. వరంగల్ ఎంపీ కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి, తదితరులు సీఎం ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రాలయం లో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ కు ఘన స్వాగతం







మంత్రాలయం, మార్చి 01 (శ్రీచక్ర): మంత్రాలయంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్టీజీ శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ కు ఘన స్వాగతం లభించింది. శనివారం విజయవాడ నుండి మంత్రి లోకేష్ మంత్రాలయం స్కూల్ గ్రౌండ్ కు ఉదయం 9.35 గంటలకు చేరుకున్నారు..ఈ సందర్భంగా అధికారులు, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన వారిలోజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి,కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 12.57 గంటలకు మంత్రి విజయవాడ బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# జిల్లాలో ఫిబ్రవరి మాసంలో 2,38,798 మంది పింఛనుదార్లకు రూ.103.33 కోట్ల పెన్షన్ పంపిణీ

×మంత్రాలయం మండల కేంద్రంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా×దాసరి శేషమ్మ కు వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్



కర్నూలు, మార్చి 01 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఫిబ్రవరి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 38 వేల 798 మంది పెన్షన్ దారులకు రూ.103.33 కోట్లు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం మండల కేంద్రం రామచంద్రనగర్ లో నివాసం ఉన్న దాసరి శేషమ్మ (63)గారి ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ ఆమెకు వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి శేషమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా పింఛన్ సక్రమంగా అందుతోందా అని ఆరా తీశారు..పెన్షన్ దారులకు వారి ఇంటికి వెళ్లి వారితో గౌరవపూర్వకంగా ప్రవర్తించి పెన్షన్ మొత్తాన్ని అందచేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్డి ఎ పిడి రమణా రెడ్డి, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు

- × నగరపాలక అధికారులతో మంత్రి టి.జి. భరత్ సమీక్ష
- × నగర ప్రగతికి ప్రణాళికలు రూపొందించండి
- × పారిశుద్ధ్యం, కుక్కల సమస్య పరిష్కారానికి దృష్టి సారించండి
- × అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేయాలి





కర్నూలు, మార్చి 1 (శ్రీచక్ర): వచ్చే వేసవిలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు.స్మార్ట్ సిటీకి ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రగతి ప్రణాళికలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కార్పొరేషన్ పరిధిలోని 52 వార్డుల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అవసరమైన ముందస్తు చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని, కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సల రోజువారీ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెత్తా సేకరణ వాహనాల కొరత ఉన్నందున, మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని, ఫిర్యాదులు రాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, రామకృష్ణ, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని శ్రీలేఖ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

×మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్





కర్నూలు, మార్చి 01 (శ్రీచక్ర): సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అడ్మిట్ చేసిన నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటలకు ఆస్పత్రికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థినిని పరామర్శించారు.పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్కూలు ఆవరణంలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కన ఉన్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థిని కి నడుముకు గాయాలు కాగా మరో 6 మందికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. నడుముకు దెబ్బ తగిలిన విద్యార్థినిని అంబులెన్స్ లో గ్రామంలో ఉన్న పి హెచ్ సి కి తరలించి, అక్కడ ఫస్ట్ ఎయిడ్ చేయించి, కర్నూలు జనరల్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థినిని పరామర్శించారు.. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులను ఆదేశించారు..తల్లిదండ్రులతో మాట్లాడి, ఆందోళన చెందవద్దని, విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత విభాగాల వైద్యులు ఉన్నారు.

# ఆర్థిక కష్టాలున్నా హామీలు అమలుచేసే దిశలో ముందుకు వెళ్తున్నాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్






## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

కర్నూలు, మార్చి 1(శ్రీచక్ర): రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బంగారుపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని.. సమయానికి పింఛన్ అందజేస్తున్నారని మహిళలు మంత్రితో చెప్పారు.అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 6 హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులు ఏపీవైపు చూసే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కష్టపడుతున్నట్లు తెలిపారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలందరూ ఓపికతో ఉండాలని కోరుతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రాఘవేంద్రుడి.. పట్టాభిషేకం మహోత్సవం

- -స్వర్ణ పాదుకలకు ముత్యాల అభిషేకం
- -స్వర్ణ రథంపై స్వామి బంగారు పాదుకలు
- -భకులతో పులకించిన శ్రీ మఠం





మంత్రాలయం, మార్చి 1,(శ్రీచక్ర ) :పవిత్ర తుంగా తీరంలో వెలసిన రాఘవేంద్ర స్వామి 404వ పట్టాభిషేకం మహోత్సవం వేడుకలు అత్యంత కమనీయంగా జరిగాయి. శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో భాగంగా, మొదటి రోజు పట్టాభిషేక మహోత్సవం పురస్కరించుకుని,ఉయ్యాల మంటపంలో స్వామి స్వర్ణ పాదుకలను స్వర్ణ సింహాసనం పై ఉంచి ముత్యాలు, ఫల పుష్పాలతో అభిషేకం చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం స్వర్ణ పాదుకలను బంగారు రథంపై ఉంచి అశేష భక్తుల హర్షధ్వనుల మధ్య ఘనంగా ఊరేగించారు. ఉత్సవాల్లో భాగంగా అంతకుముందు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు విశేష పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష క్షీరాభి శేకం నిర్వహించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యాలు సమర్పించి హారతి ఇచ్చారు. ఉత్సవాను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో శ్రీ మఠం పులకించినది. కార్యక్రమంలో పండిత కేసరి రాజా యస్ గిరియాచార్యులు, ఏఏఓ మాధవ్ శెట్టి , మేనేజర్ వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్,ఇంజనీర్ సురేష్ కోనాపూరు, ధార్మిక సిబ్బంది బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ తదితర మఠం పండితులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన ప్లీనరికి భూమి పూజ

పిఠాపురం, మార్చి 1, (న్యూస్ పల్స్)జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించేందుకు ఆపార్టీ పిఠాపురం వేదికగా భారీ ఏర్పాట్లు చేస్తోంది.. ఈక్రమంలోనే 14వ తేదిన పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ భారీ సభకు సంబంధించి భూమి పూజ శనివారం మూడు గంటలకు చేస్తున్నారు.. ఈ ఏర్పాట్లపై జనసేన పీఏసీ ఛైర్మన్, సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం పరిశీలించారు. కాకినాడ జిల్లాలోని చిత్రాడ-కాకినాడ రోడ్డులో ఉన్న ఎస్బీ వెంచర్ స్థలం వద్ద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక తొలి ప్లీనరీ కావడంతో ఆవిర్భావ సభను భారీ ఎత్తులో నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు దిశగా జనసేన పార్టీ ప్రయత్నాలు షురూ చేసింది.. ఇందుకోసం చిత్రాడ వద్ద సుమారు 200 ఎకరాలకు పైబడిన ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసి భూమి చదును పనులు చేపట్టారు. ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, జనసేన ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు ఎంపీలు సభకు హాజరవుతారు. దూర ప్రాంతాల నుండి వచ్చే మహిళలు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అధినేత పవన్ కళ్యాణ్‌తోపాటు పార్టీ ముఖ్యనేతలు, వీఐపీలు నేరుగా సభా స్థలికి వెళ్లేలా ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ నెల 14న జరగనున్న భారీ బహిరంగ సభ విషయంలో ఏర్పాట్లన్నీ పక్కాగా నిర్వహించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి మనోహర్ సూచించారు.

# రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలి

## రీ సర్వే కు ముందుగా రైతులకు తప్పనిసరిగా నోటీసులు ఇవ్వాలి

## ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామములో రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు మార్చి 01 (శ్రీచక్ర): పైలెట్ గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్వే మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో రీ సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కడిమెట్ల గ్రామ పొలాల్లో రీ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి, తగిన సమయం ఇవ్వాలని, తదుపరి వారి సమక్షంలోనే భూములను సర్వే చేయాలని కలెక్టర్ సర్వే అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా, పర్ఫెక్ట్ గా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడే ఉన్న రైతులు గొల్ల కేశన్న, గొల్ల చెన్నయ్య ల తో కలెక్టర్ మాట్లాడారు.. రైతులతో మాట్లాడుతూ సర్వే చేయడానికి ముందే మీకు నోటీసులిచ్చారా? మీకు పాస్ పుస్తకాలు ఉన్నాయా? రీ సర్వేలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని కలెక్టర్ ఆరా తీశారు.. అనంతరం అధికారులతో మాట్లాడుతూ సర్వే చేసేటపుడు భూమి విస్తీర్ణంలో ఏమైనా తేడాలు వచ్చాయా అని ఆరా తీశారు..ఫీల్డ్ స్టోన్స్ గురించి మండల సర్వేయర్ లు విలేజ్ సర్వేయర్ లకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రోవర్ ద్వారా భూమిని కొలిచే తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.. ఆర్ ఎస్ ఆర్ 1బి , ఓల్డ్ ఆర్ ఎస్ ఆర్ , అడంగల్, ఎఫ్ ఎం బి , 10 వన్ రికార్డులను పరిశీలించి, రికార్డుల నిర్వహణ ఎలా చేయాలి అని వివరించారు..రీ సర్వే కు సంబంధించిన రికార్డ్స్, సర్వే మ్యాప్ లను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సర్వే ఏడి ముని కన్నన్, తహసిల్దార్ శేష ఫణి, సర్వేయర్లు, వీఆర్వోలు,తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెంట్ తప్పనిసరి- లేకుంటే జరిమానా ట్రాఫిక్ సీఐ మన్సరుద్దీన్

కర్నూలు, మార్చి 1 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ల ఉత్తర్వుల మేరకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ మాట్లాడుతూ శనివారం 1వ తేదీ నుండి సవరించిన మోటారు వాహనాల చట్టం అమలులోకి వచ్చినందున వాహనాలపై ప్రయాణించే వాహన చోదకులు వాహనం నడిపే సమయంలో మోటారు వాహన చట్టాన్ని అనుసరించి కచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని యెడల భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంపై వెళ్లినప్పుడు వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనక సీట్లో కూర్చున్న వ్యక్తి కూడా కచ్చితంగా హెల్మెట్ ధరించవలెను. వాహనాలపై ఉన్న చలానాలు 90 రోజులుగా జరిమానా కట్టకుండా పెండింగ్లో ఉంటే సదరు వాహనం సీజ్ చేసేలా చర్యలు తీసుకోబడును. వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్సు, వాహన ఇన్స్యూరెన్స్, పొల్యుసన్ పత్రాలు అన్నింటినీ పోలీసు వారు అడిగినప్పుడు చూపించవలెను. డాక్యుమెంట్ సరిలేని యెడల జరిమానాలు వేయబడును అని తెలియజేశారు.



# ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి.
- నవాబుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులు ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.





తాడేపల్లిగూడెం (నవాబుపాలెం )మార్చి 1,(శ్రీ చక్ర )సామాజిక పెన్షన్ లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బల్పడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల నగదును అందజేశారు. పింఛన్లను అందజేస్తున్న సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లబ్ధిదారులను కుశల ప్రశ్నలు వేస్తూ ఆరోగ్యం బాగుందా, ఇంటికి వచ్చి పెన్షన్ అందజేస్తున్నారా, నెలకు ఎంత ఇస్తున్నారు, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారని అని ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ మొదటి తేదీన వేకువజామునే ఇంటి వద్ద పింఛన్ అందుకుంటున్నామని, ఇబ్బందులు ఏమీ లేవని సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో పింఛను మొత్తాన్ని పెద్ద ఎత్తున పెంచి అందజేయడం జరుగుతుందన్నారు. పింఛను సద్వినియోగం చేసుకొని ఖర్చులు పోను నెలనెలా కొంత మొత్తాన్ని . పొదుపు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 25 రకాల పింఛన్లను 2,26,044 మంది లబ్ధిదారులకు రూ.96.61 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నూరు శాతం పింఛన్ల పంపిణీని వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పింఛన్దారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను అందజేయాలని ఏదైనా ఫిర్యాదు అందుకే చర్యలు తప్పవని హెచ్చరించారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో ఎం.విశ్వనాథం, సర్పంచ్ మద్దుకూరి గంగా భవాని, డిఆర్డిఏ ఏపీవో పెన్షన్స్ టి.మురళీకృష్ణ,, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డీ.ఎన్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఆప్టిట్యూడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



భీమవరం మార్చి 1( శ్రీచక్ర)డీ.ఎన్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆప్టిట్యూడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ శనివారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. .. గత ఎనిమిది రోజులగ ట్రైనింగ్ కార్యక్రమం థర్డ్ ఇయర్ విద్యార్థుల కోసం నిర్వహించబడింది. ఇందులో విద్యార్థులకు ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, మ్యాథమెటికల్ రీజనింగ్, సమయపాలన, ఇతర ముఖ్యమైన సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి శిక్షణ ఇవ్వబడింది.ఈ కార్యక్రమంలో మిస్. డి. ఎల్.ఎన్.డీ. లక్ష్మి , ప్రముఖ ఆప్టిట్యూడ్ శిక్షకులు విద్యార్థులకు ట్రైనింగ్ అందించారు. ఈ ట్రైనింగ్ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఈ ప్రోగ్రామ్, ప్రతి విద్యార్థికి ఆప్టిట్యూడ్ సామర్థ్యాలను పెంచే అవకాశం ఇస్తుంది. ఇది వారికి ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధించడంలో సహాయపడుతుంది." అని తెలిపారు.కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు బాబు మాట్లాడుతూ , "ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు వారి కెరీర్ అభివృద్ధికి మరియు పరిశ్రమలలో మంచి అవకాశాలను పొందడానికి అత్యంత ఉపయోగకరమైనది. ఆప్టిట్యూడ్ పరీక్షలపై మంచి జ్ఞానం, సమయపాలన, అలాగే జ్ఞానాన్ని విస్తరించుకోవడం ఎంతో ముఖ్యం. ఈ 8 రోజుల ట్రైనింగ్, విద్యార్థులకు వారి దృష్టిని పెంచడానికి, పరిశ్రమ అవసరాలు మరియు ఛాలెంజ్‌లను ఎదుర్కొనడానికి తగిన దిశగా ప్రేరణ ఇస్తుంది." అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. యమ్. అంజాన్ కుమార్ , మాట్లాడుతూ , "ఈ ఆప్టిట్యూడ్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు తమ ఆప్టిట్యూడ్ సామర్థ్యాలను పెంచుకుని, ఉద్యోగ అవకాశాల్లో విజయం సాధించడానికి మరింత సన్నద్ధత పొందగలుగుతారన్నారు ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని డా.సిహెచ్. రామ్ కిషోర్ ప్లేస్మెంట్ డైరెక్టర్ తెలిపారు. . కే. వెంకన్న నాయుడు, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇతర సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహాయం చేశారని కాలేజీ యాజమాన్యం తెలిపారు.

# బిజేపి జిల్లా అద్యక్షులు చేతికి కాజులూరు కమిటీ వివరాలు.



కాజులూరు మండల అధ్యక్షులు శివాజీ.కాజులూరు, మార్చి 1( శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణకు కాజులూరు మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ మండల పరిధిలో గల బిజెపి కమిటీ వివరాలను అందజేశారు.ఈమేరకుబిజెపి జిల్లా పదాధికారుల నూతన మండల అధ్యక్షులు సమావేశం జరిగింది.జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర సంఘటన మాత్యులు మధుకర్ శ్రీ హాజరయ్యారు. మండలంలో బిజెపి ప్రస్తుత పరిస్థితి, బూత్ కమిటీలు పూర్తి, శక్తి కేంద్ర ఇన్చార్జెస్ ఎంతమంది, క్రియాశీల సభ్యులు ఎంతమంది, అనే విషయాలపై సమావేశం చర్చ జరిగింది .ఈ సమావేశానికి కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు, పుణ్యమంతుల శివాజీ హాజరై మండల బిజెపి పదాదికారులు, మండల కమిటీ, క్రియాశీలక సభ్యుల, వివరాలు బూత్ కమిటీ అధ్యక్షులు, తదితర వివరాలు అందజేశారు .ఈ కార్యక్రమానికి కాజులూరు మండల బిజెపి శ్రేణులు హాజరైయ్యారు.

# మానసిక ఒత్తిడిని జయించి మంచి ఫలితాలు పొందండి.కార్మిక శాఖ మంత్రి సుభాష్






రామచంద్రపురం, మార్చి 1(శ్రీచక్ర):విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెన్త్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం, ఆందోళన తగ్గించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి విద్యార్థుల విజయం కోరుతూ సంకల్ప్ - 2025 పేరుతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మోటివేషన్ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు అనే భయాన్ని విడనాడి మానసిక ప్రశాంతతను పొందడం ద్వారా, ఉన్నత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. ఇప్పటికే 18 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్నారని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. మంచి ఉత్తీర్ణత శాతం సాధించిన పేద విద్యార్థులను తాను చదివిస్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ పరీక్షల పట్ల భయాందోళనలు వీడి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రామచంద్రపురం నియోజవర్గంలో టెన్త్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విజేతలకు లాప్టాప్ లు బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు. అలాగే డీఎస్సీ ఉచిత కోచింగ్ నిర్వహించి పేద విద్యార్థుల్లో నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు.ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డి.సాయిశ్రీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. అనుకూల ఆలోచనలు, మానసిక ప్రశాంతత, యోగ ధ్యానం, ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల విజయం కోరుతూ అయినవిల్లి వినాయకుడి గుడిలో పూజలు చేసిన పెన్నులు, స్టడీ మెటీరియల్ ను, మంత్రి సుభాష్, ఫౌండేషన్ చైర్మన్ సత్యం, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఈవో రామ్ లక్ష్మణ్ మూర్తి, ఎంఈఓ లు తాడి వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, నాయుడు మాస్టర్, రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నుడా ఆధ్వర్యంలో నగరాలు, పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ ఆనంద్





ప్రజలకు అందుబాటు ధరలలో ఇంటి స్థలాలు:నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిఐ లవ్ యు నెల్లూరు బోర్డులను ఏర్పాటు చేయాలని వినతినుడా అథారిటీ సమావేశంలో 21 అజెండా అంశాలకు ఆమోదంశ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి 1నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (నుడా) ఆధ్వర్యంలో నెల్లూరు నగరంతో పాటు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ నుడా కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. శనివారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెం గాంధీనగర్‌లో గల నుడా కార్యాలయంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, నుడా అథారిటీ సభ్యులు హాజరైయ్యారు. తొలుత 21 అజెండా అంశాలను కమిటీ ఆమోదం కోసం నుడా జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సురేష్ చదివి వినిపించారు. నుడా కార్యకలాపాల కోసం సిబ్బంది నియామకం, లేఅవుట్ల అభివృద్ధి, బడ్జెట్ కేటాయింపులు అజెండాలో ప్రధాన అంశాలుగా పొందుపరిచారు.అజెండాలోని అంశాలవారీగా సభ్యుల సమక్షంలో కలెక్టర్ సమీక్షించి ఆమోదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధితో పాటు నుడా పరిధిలోని ప్రాంతాల్లో మంచి లేఅవుట్లు వేసి ప్రజలకు తక్కువ ధరకు ఇంటిస్థలాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రత్యేక కార్యాచారణతో పనిచేయాలని పిలుపునిచ్చారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని పలు పట్టణాలు, పంచాయతీల్లో అన్ని అనుమతులతో ఎంఐజి లేఅవుట్లు, నుడా ఆధ్వర్యంలో లేఅవుట్లు వేసి తక్కువ ధరకు ఇంటి స్థలాలను ప్రజలకు అందించడవే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూమిని నుడా స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. మన నెల్లూరు ప్రత్యేకతను చాటేలా ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ బోర్డులను కలెక్టరు కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే నగరంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లు, దుకాణాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆ నియోజకవర్గాల పేరుతో సెల్ఫీ పాయింట్లను అందంగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నగరంలోని ఇనుగాలమ్మ గుడి సమీపంలో ఎన్టిఆర్ నెక్లెస్ రోడ్డు వద్ద తాను ఏర్పాటుచేసిన ఐలవ్‌యు నెల్లూరు సెల్ఫీ పాయింట్ చాలా అందంగా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. అదేతరహాలో మంచి ప్రదేశంలో ఇప్పుడు ఏర్పాటుచేస్తామన్నారు. వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ 11మంది నుడా అథారిటీ సభ్యుల ఆధ్వర్యంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. కొత్త లేఅవుట్ల ఏర్పాటు, నుడా అభివృద్ధి కార్యక్రమాలు, నుడా బడ్జెట్‌కు కమిటీ ఆమోదం తెలిపినట్లు వైస్ చైర్మన్ చెప్పారు. నుడా ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
ఆదివారం 02 మార్చి 2025

# పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి1నెల్లూరు నగరంలోని న్యూమిలిటరీ కాలనీలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం వేదాయపాలెం సమీపంలోని న్యూమిలిటరీ కాలనీలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కలెక్టర్ ఆనంద్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఒకటోతేదీ ఉదయమే తమ ఇంటి వద్దకు అధికారులే వచ్చి పింఛన్లు అందించడం పట్ల కలెక్టర్‌తో తమ సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టరు వెంట విఆర్వో ప్రమీల, వెల్ఫేర్ సెక్రటరీ మోజఫ్ తదితరులు ఉన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను త్వరగా ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి



కర్నూల్ లీగల్, మార్చి1 (శ్రీ చక్ర) : కర్నూల్ జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కర్నూలు లో హైకోర్టు బెంచ్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలసి కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి కృష్ణమూర్తి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ మంత్రి స్పందించి కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సంబంధించి తాను వ్యక్తిగతంగా చర్యలు తీసుకుంటున్నానని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే న్యాయవాదుల సంక్షేమము కోసం కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాశెట్టి శ్రీనివాసులు, జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడు మృతి

## టిడిపికి తీరని లోటు, అన్ని రకాలుగా ప్రభుత్వం మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా,

**ప్రభుత్వం తరపున నుండి రూ ఒక లక్ష 50 వేల రూపాయలు మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం,**

**ఎమ్మిగనూరు - కోసిగి రహదారి ఏర్పాటుకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి రోడ్డుకు మహర్దశ ఏర్పాటు చేస్తాం,**

**× ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,**



ఎమ్మిగనూరు,మార్చ్, 1 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని ఎల్లమ్మ బీడు ప్రాంతంలో నివసిస్తున్న చేనేత కార్మికుడు మాదుగుండు ఆదెన్న వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కూటమి ప్రభుత్వం తరఫున ఒక లక్ష యాభై వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం మృతి చెందిన ఆదెన్న కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ చేనేత కార్మికులకు ఏ ఇబ్బందులు వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఏ కష్టం వచ్చినా వారి కష్టంలో పాలు పంచుకుంటామని తెలిపారు. అలాగే ఎమ్మిగనూరు - కోసిగి రహదారి సమస్య గత కొన్నేళ్ల నుండి పేరుకుపోయిందని కాబట్టి కోసిగి రోడ్డు ఒకపక్క మంత్రాలయం నియోజకవర్గ పరిధిలో ఉండగా, మరోపక్క ఆర్ అండ్ బి పరిధిలో ఉందని, దీనిపై అమరావతిలో అధికారులతో చర్చించి ఈ రోడ్డుకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి రోడ్డును వేయించే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రస్తుతానికి ప్రజలకు ఇబ్బందులు రాకుండా రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమం అందిస్తూనే, యువతకు ఉపాధి కల్పన:మంత్రి నారాయణ

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి 1పేదలకు సంక్షేమం అందిస్తూనే, యువతకు ఉపాధి కల్పన ద్వారా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ రూపొందించామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.శనివారం నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్షలు నిర్వహించిన మంత్రి నారాయణ అనంతరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు అవసరమైన సదుపాయాల గురించి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇతర ముస్లిం మత పెద్దలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బడ్జెట్ లో పెద్దపీట వేసిన చేతల ప్రభుత్వం తమదన్నారు. ఓవైపు పేదలకు సంక్షేమం అందిస్తూనే, మరోవైపు యువతకు ఉపాధి కల్పించడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ రూపొందించామని తెలిపారు. అదేవిధంగా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన స్థానిక సంస్థల ఆదాయాలను ఆయా స్థానిక సంస్థల అవసరాలకే వాడుకునే విధానాన్ని కాలరాస్తూ గత ప్రభుత్వం తెచ్చిన విధానాన్ని మారుస్తున్నామన్నారు.దీని ద్వారా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీల అవసరాలకు ఖర్చు చేసే విధంగా మార్పులు చేశామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే కార్యక్రమం చేపడతామన్నారు. నదులు , చెరువులలోని ఉపరితల నీటిని శుద్ధిచేసి అందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే మూడేళ్లలో 13,750 కోట్లు నిధులతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రతి రోజు 135 లీటర్ల మంచినీరు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి కున్న అపార అనుభవంతో నిర్వీర్యమైన అన్ని రంగాలను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పోగుపడిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగించే చర్యలు ప్రారంభించామన్నారు.





రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు సంపూర్ణ సహకారంరంజాన్ మాసంలో నెల్లూరు నగరంలోని ముస్లిం సోదరులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ముస్లిం మత పెద్దల సమక్షంలోనే మున్సిపల్, పోలీస్, విద్యుత్ అధికారులతో సమీక్షించి వారికి అవసరమైన చర్యలు చేపట్టమని ఆదేశించామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల రోజుల పాటు నగరంలోని ప్రతి మసీదు వద్ద పరిశుభ్ర వాతావరణం ఉండేవిధంగా పారిశుధ్య ఏర్పాట్లు చేయవలసిందిగాను, అలాగే మున్సిపాలిటీ ద్వారా మంచినీటిని ఉదయం 3 గంటలకు అందించాలని, అవసరమైన ప్రాంతాల్లో షాపులు అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగించే విధంగా, అవసరమైన ప్రాంతాల్లో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా, అలాగే పోలీస్ టికెట్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించామన్నారు.అంతకు ముందు నగరంలో పారిశుధ్యం, అందుకు అవసరమైన మెషినరీ , ఫాగింగ్ మిషన్లు, స్వీపింగ్ మిషన్లు, కాంపక్ మిషన్లు గురించి, వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ తహసిన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు కోటి రూపాయలతో వీవర్స్ కాలనీ సిసి రోడ్లు ఏర్పాటుకు కృషి,

× రివర్స్ కాలనీలో మొత్తం 8 సీసీ రోడ్లు వేయిస్తున్నాం
,× అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లను పంపిణీ చేస్తాం,
× రెండు నెలల్లో తల్లికి వదనం అందిస్తున్నాం,
× పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,





ఎమ్మిగనూరు,మార్చి,1 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని చేనేత కార్మికులకు కోటి రూపాయలతో వివర్స్ శాల ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 26వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక కష్టం ఉన్నప్పటికీ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళకు భావించి సీఎం చంద్రబాబు నాయుడు పాలన కొనసాగిస్తున్నారు అని తెలిపారు. అతి త్వరలోనే పేదలందరికీ టిడిక్కో గృహాలు అందించడం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగిలిన శాతాన్ని పూర్తి చేస్తామని, వీవర్స్ కాలనీలోని ఉన్న మొత్తం ఎనిమిది లైనులకు సీసీ రోడ్డు ఏర్పాటుకు సిద్ధం చేశామని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి ఉపాధి, తాగడానికి నిల్లు సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా రెండు నెలల్లో తల్లికి వదనం నగదు, ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరికీ పల్లకి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం అందించడం ?ళి7:46 ఖఓ, 3/1/2025ఠ +91 97038 60909: జరుగుతుందని స్పష్టం చేశారు. మరోపక్క అన్నదాత సుఖీభవ 20 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. బీసీల కోసం ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచి రైతులపై ఎనలేని భారాన్ని మోపారాన్ని తెలిపారు. బడ్జెట్ లో ఎక్కడైనా ఒక్కరూపాయి కూడా కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచలేదని తెలిపారు. వార్డుల్లో కానీ పల్లెల్లో కానీ సీసీ రోడ్లు వేస్తున్నామని తెలిపారు.గత వైకాపా ఎమ్మెల్యే వార్డుల్లో పర్యటించి ప్రజలను పలకరించిన పాపాన ఎక్కడ లేదని ఆరోపించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని శివారు ప్రాంతాల్లో మైక్రో ఫిల్టర్, ట్యాంకర్ల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఎస్సీ హాస్టల్ ఏర్పాటుకు చొరవ చూపిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు,



ఎమ్మిగనూరు,మార్చ్, 1 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని, చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది దళిత విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ ఎస్సీ హాస్టళ్లు లేక విద్యార్థులు చాలామంది తీవ్రంగా నష్టపోతున్నారని తెలుసుకొని ఎమ్మిగనూరులో ఎస్సీ హాస్టళ్లు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపి,సాధించిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాదిగ నాగరాజు బొగ్గు రమేష్ నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు.సుదీర్ఘకాలం నుండి ఎస్సీ బాలుర మరియు బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయాలని గత వైసిపి ప్రభుత్వ హాయంలో అనేకసార్లు వివిధ విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం జరిగిందనీ,విద్యార్థి సంఘాలు ఉద్యమాలు చెస్తే అప్పట్లో ఆర్థిక శాఖ మంత్రి మరియు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి విద్యార్థి సంగం నాయకులపై అక్రమ కేసులు బనాయించడం జరిగిందనీ గుర్తు చేశారు.ప్రస్తుత ఎమ్మిగనూరు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి ఒకే ఒక సారి విన్నవించడం జరిగిందనీ,అందుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని పక్క భవనాలుతో నిర్మిస్తాం అని తెలపడం జరిగిందనీ,ఎమ్మెల్యే బీవీ అదే మాటను చేసి చూపించారు.హాస్టళ్ళు నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తేవడం జరిగిందని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు.అదేవిధంగా ఎస్సీ హాస్టళ్లు భవనాలకు కూడా ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తెచ్చి ఏర్పాటుకు కృషి చేస్తారనీ ఆశిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ నాయకులు,విద్యార్థులు,హాస్టల్ వార్డెన్లు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల అధ్యక్షులు రాంపురం రఫీక్,జిలాని, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపునకు శంఖుస్థాపన

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు: మార్చి 1అల్లిపురం డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపుకు మాజీమంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణనగరంలోని తొమ్మిదవ డివిజన్ పరిధిలో ఉన్న అల్లిపురం డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపు కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాసన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, కువ్వారపు బాలాజీ తదితర ముఖ్య నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త పై పన్ను విధించి చెత్త ప్రభుత్వంగా మిగిలిపోయిందని, ప్రజలపై చెత్త పన్ను విధించి 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మిగిల్చి పోయిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికే 3నీ లక్షల టన్నుల చెత్త తొలగించడం జరిగిందని ,మిగిలిన 55 లక్షల టన్నుల చేతను అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు.నేడు అల్లిపురం డంపింగ్ యార్డ్, దొంతాలి డంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపునకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. రానున్న ఆరు నెలల్లో డంపింగ్ యార్డ్ లో పూర్తిస్థాయి చెత్త తొలగించి గ్రీనరీని ఏర్పాటు చేస్తామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. రాష్ట్రమున్సిపాలిటీల ఆదాయాలను దారి మళ్లించి





ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసిందన్నారు. గత ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘించి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిందన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు వివిధ రూపాల్లో కట్టే పన్నులతో ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయమని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో స్వచ్ఛభారత్ కింద 2800 కోట్లు నిధులు రాష్టానికి మంజూరైన మ్యాచింగ్ గ్రాంట్స్ కట్టక పోవడంతో నిర్లక్ష్యం చేసిందన్నారు.రోడ్లను శుభ్రపరిచేందుకు 72 స్వీపింగ్ యంత్రాలను కొనుగోలు చేస్తున్నామని, త్వరలో యంత్రాలతో రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టనున్నామని మంత్రి తెలిపారు.నెల్లూరు నగరాన్ని అభివృద్ధి కి నారాయణ ఎంతో కృషి చేస్తున్నా రన్నారనీ ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్ర మోహన రెడ్డి అన్నారు.తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఉండడం మూలంగా ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు ఇదే విషయమై మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ తొలగింపుకు 23.88 కోట్ల తో చర్యలు చేపట్టారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి,మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ,పలువురు నాయకులు ,అధికారులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## కివీస్ తో మ్యాచ్  ఏడు రికార్డులు కోహ్లీ ఖాతాలో?

హైదరాబాద్: ఛాంపియన్ ట్రోఫీలో పాక్ జట్టుపై విరాట్ కోహ్లీ సెంచరీతో చేయడంతో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో విరాట్ కోహ్లీ 51 సెంచరీలు పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. గతంలో సచిన్ టెండూల్కర్ 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ పలు రికార్డు సృష్టించి రికార్డుల రారాజుగా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం విరాట్ ముందు ఏడు రికార్డులు ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆ రికార్డులు బద్దలు కొట్టే అవకాశం ఉంది. ఛాంపియన్ ట్రోఫీలో టీమిండియా తరపున విరాట్ 15 ఇన్నింగ్స్‌లలో 651 పరుగులు చేశాడు. కానీ శిఖర్ ధావన్ పది ఇన్నింగ్స్‌లలో 701 పరుగులతో తొలి స్థానంలో ఉండగా రెండో స్థానంలో సౌరవ్ గంగూలీ (665) ఉన్నాడు. కోహ్లీ 51 పరుగులు చేస్తే చరిత్ర సృష్టిస్తాడు.ఛాంపియన్ ట్రోఫీలో వెస్టిండీస్ ఆటగాడు క్రిస్ గేల్ 791 పరుగులతో తొలి స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్, సెమీ ఫైనల్ మ్యాచ్ లలో విరాట్ 142 పరుగులు చేస్తే మరో రికార్డును తన ఖాతాలో వేసుకోవచ్చు. వన్డేలలో న్యూజిలాండ్‌పై సచిన్ 42 ఇన్నింగ్స్‌లలో 1750 పరుగులు చేసి తొలి స్థానంలో ఉండగా విరాట్ 31 ఇన్నింగ్స్‌లలో 1645 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌పై ఆరు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్లు విరాట్, వీరేంద్ర సెహ్వాగ్, రికీ పాంటింగ్‌లు ఉన్నారు. కివీస్‌పై ఒక్క సెంచరీ చేస్తే ఆ జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన రికార్డు కొల్లగొడుతాడు.



ఛాంపియన్ ట్రోఫీలో 6 హాఫ్ సెంచరీలతో శిఖర్ ధావన్, సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రావిడ్ తొలి స్థానంలో ఉన్నారు. వరల్డ్ కప్‌లో 23 అర్ధ శతకాలతో విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ ఫస్ట్ పొజిషన్‌లో ఉన్నారు. ఛాంపియన్ ట్రోఫీ, వరల్డ్ కప్‌లో కలిసి 29 హాఫ్ సెంచరీలతో విరాట్ రికార్డులోకి కెక్కాడు.విరాట్ కోహ్లీ తక్కువ ఇన్నింగ్స్(299) 14000 పరుగులు చేసి రికార్డు నెలకొల్పాడు. సచిన్ టెండూల్కర్ 463 ఇన్నింగ్స్‌లలో 18, 426 పరుగులు, కుమార్ సంగక్కర్ 404 ఇన్నింగ్స్‌లలో 14,234, విరాట్ కోహ్లీ 299 ఇన్నింగ్స్‌లలో 14085 పరుగులు చేశాడు. టీమిండియా తరుపున విరాట్ కోహ్లీ 158 క్యాచ్‌లు పట్టి తొలి స్థానంలో ఉండగా రెండో స్థానంలో అజాహరుద్దీన్ 156తో ఉన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా మహేల జయవర్ధన్ 218 క్యాచ్‌లతో తొలి స్థానంలో వరసగా రికీ పాంటింగ్(160), విరాట్ కోహ్లీ(158)లు ఉన్నారు.

## టీమిండియా వల్లే మీకు జీతాలు.. ఈ పొగరు మాటలే వద్దు: సునీల్ గవాస్కర్

ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్ సెమీస్ చేరకపోవడంతో ఆ బాధను టీమిండియాపై వెళ్లగక్కుతున్నారని విమర్శించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగానే జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్‌కు తమ జట్టును పంపేందుకు బీసీసీఐ నిరాకరించింది. ఆటగాళ్ల భద్రతకు సమస్య ఏర్పడుతుందని, తటస్థ వేదికగా మ్యాచ్‌లు నిర్వహించాలని కోరింది. దాంతో ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీని నిర్వహిస్తోంది.దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపింది. అయితే ఒకే వేదికగా భారత మ్యాచ్‌లు జరగడం ద్వారా ఆ జట్టుకు అధిక ప్రయోజనం కలుగుతుందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు నాజర్ హుస్సేన్, మైక్ అథర్టన్‌తో పాటు ఆస్టేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నారు. ఇది అన్యాయమని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై సునీల్ గవాస్కర్ ఘాటుగా బదులిచ్చాడు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే బదులు సొంత జట్టు ప్రదర్శనపై ఫోకస్ పెట్టాలని హితవు పలికాడు. టీమిండియా ద్వారా వచ్చే ఆదాయంతోనే వారికి జీతాలు దక్కుతున్నాయని కూడా తెలిపాడు.'ఇంగ్లండ్ రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో సెమీఫైనల్ చేరలేకపోయింది. ఆ బాధను వేరే జట్లపై వెళ్లగక్కడం సరికాదు. ముందుగా ఇంగ్లండ్ జట్టు లోపాలపై దృష్టిసారించండి. ఈ విషయాలను నాజర్ హుస్సేన్, మైక్ అథర్టన్ అర్థం చేసుకుంటారని భావిస్తున్నా. ఇంగ్లండ్ సెమీస్ చేరకపోవడానికి గల కారణాలపై సమాలోచనలు చేయండి. అంతేకానీ టీమిండియా గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. ఇంగ్లండ్ ఆటగాళ్లు ఈ ఫలితాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. జట్టును గాడిలో పట్టేందుకు అవసరమైన చర్యలను సూచించండి.దేశం కోసం ఆడేటప్పుడు బాధ్యత కూడా చాలా ఎక్కువగా ఉంటుందని గ్రహించాలి. అంతేకానీ, 'భారత్‌కు అలాంటి అవకాశం వచ్చింది. మాకు మాత్రం రాలేదు'అని విచారం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదు. ఇలాంటి పొగరు మాటలు మాట్లాడవద్దని గతంలో చెప్పాను. కానీ మళ్లీ అలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు టీమిండియా అందించే సేవలు అద్భుతం. ప్రతిభ పరంగానే కాకుండా అర్థికంగానూ వెన్నదన్నుగా నిలుస్తోంది. టీవీ, మీడియా హక్కుల ద్వారా భారీగా ఆదాయం వస్తోంది. ఇంగ్లండ్ కామెంటేటర్లకు జీతాలు పరోక్షంగా టీమిండియా వల్లనే వస్తున్నాయి. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.



## సౌతాఫ్రికా కర్మ కాలితే.. అఫ్ఘానిస్థాన్ సెమీస్ చేరే ఛాన్స్? – ఎలాగంటే?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా తాజాగా జరిగిన కీలక అఫ్ఘానిస్థాన్– ఆస్ట్రేలియా మ్యాచ్ లో వర్షం పడటం వల్ల ఫలితం నిర్ణయించలేదు. దీంతో రెండు జట్లకు చెరో పాయింట్ ను కేటాయించడం వల్ల ఆసీస్ నాలుగు పాయింట్లతో సెమీస్ కు అర్హత సాధించగా, అఫ్ఘాన్ మాత్రం దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించే పరిస్థితిలో ఉంది. అయితే, ఆఫ్ఘానిస్థాన్ కు ఇంకా సెమీ ఫైనల్‌కు చేరే అవకాశాలు కాస్త ఉన్నాయి. దీనికి కొన్ని సమీకరణాలు సహకరించాల్సి ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం..ఆఫ్ఘానిస్థాన్ సెమీ ఫైనల్స్ చేరుకోవడం అనేది ఇంగ్లాండ్ పై ఆధారపడి ఉంది. గ్రూప్ బీలో ఇంకా ఇంగ్లాండ్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య ఒకే ఒక్క మ్యాచ్ మిగిలి ఉంది. మార్చి 1న ఇది జరగనుంది. ఈ మ్యాచ్ లో సాధారణంగా దక్షిణాఫ్రికా గెలిచినా.. ఓడినా సెమీస్ కు చేరుకుంటుంది. కానీ సౌతాఫ్రికా కర్మ కాలి భారీ తేడాతో ఓడితే మాత్రం అఫ్ఘానిస్థాన్ కు అది కలిసొస్తుంది. రన్ రేట్ తేడా కారణంగా అఫ్ఘాన్ సెమీస్ చేరుతుంది.కాబట్టి దక్షిణాఫ్రికాపై ఇంగ్లాండ్ భారీ స్కోరు చేయాలి. ముందుగా ఇంగ్లాండ్ బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ సాధించి, 207 పరుగులు తేడాతో విజయం సాధించాలి. లేదంటే సౌతాఫ్రికా మొదట బ్యాటింగ్ చేస్తే, ఇంగ్లాండ్ ఆ లక్ష్యాన్ని 11.1 ఓవర్లలోనే ఛేదించాలి.. అప్పుడు అఫ్ఘాన్ సెమీస్ కు చేరుకుంటుంది. అసలు ఈ మ్యాచ్ కు వర్షం కారణంగా రద్దైతే.. దక్షిణాఫ్రికా సెమీస్ కు వెళ్లిపోతుంది.ప్రస్తుతం, గ్రూప్ బీలో ఆస్ట్రేలియా ఖాతాలో 4 పాయింట్లు (0.475) ఉన్నాయి. దక్షిణాఫ్రికా ఖాతాలో 3 పాయింట్లు (2.140), ఆఫ్ఘానిస్థాన్ ఖాతాలో 3 పాయింట్లు (-0.990) ఉన్నాయి. ఇక ఇంగ్లాండ్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.



## షమీకి రెస్ట్.. హర్షదీప్‌కు ఛాన్స్!



దుబాయ్: భారత ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీకి రెస్ట్ ఇవ్వనున్నారు. చాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో.. షమీ లేకుండానే టీమిండియా బరిలోకి దిగనున్నది. పాకిస్థాన్‌తో మ్యాచ్ సమయంలో షమీ పిక్క కండరాలు పట్టేసిన విషయం తెలిసిందే. దీంతో అతనికి రెస్ట్ ఇవ్వాలని టీం మేనేజ్మెంట్ ఆలోచిస్తున్నది. అయితే ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో.. షమీ స్థానంలో హర్షదీప్‌కు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తున్నారు.బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కల్ సమక్షంలో హర్షదీప్ శుక్రవారం ప్రాక్టీస్ చేశాడు. ప్రాక్టీస్ సెషన్‌లో హర్షదీప్ 13 ఓవర్లు బౌల్ చేశాడు. షమీ మాత్రం 7 ఓవర్లు బౌల్ చేసినట్లు తెలుస్తోంది. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం మూడు ఓవర్లు వేయగానే.. షమీ తన కుడి కాలి కోసం ఫిజియో చికిత్స తీసుకున్నాడు. అయితే కీలకమైన సెమీస్ మ్యాచ్ ముందు.. షమీకి రెస్ట్ ఇవ్వాలని టీం మేనేజ్మెంట్ భావిస్తున్నది. బౌలింగ్ లైనప్‌లో స్వల్పంగా తేడా ఉంటుందని అసిస్టెంట్ కోచ్ రియాన్ డోస్చే తెలిపారు.


## గాయపడ్డ ఆసీస్ బ్యాటర్.. సెమీస్‌కు మాథ్యూ షార్ట్ డౌటే



లాహోర్: ఆస్ట్రేలియా ఓపెనింగ్ బ్యాటర్ మాథ్యూ షార్ట్ గాయపడ్డాడు. దీంతో అతను చాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో ఆడేది అనుమానంగా ఉన్నది. ఆఫ్ఘనిస్తాన్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. 15 బంతుల్లో 20 రన్స్ కొట్టిన అతను.. కొంత ఇబ్బందిపడినట్లు తెలుస్తోంది. అయితే గ్రూపు బీ నుంచి నాలుగు పాయింట్లతో ఆస్ట్రేలియా సెమీస్‌కు వెళ్లింది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. షార్ట్ 63 రన్స్ చేశాడు.ఫామ్‌లో ఉన్న షార్ట్ గాయపడడంతో ఆస్ట్రేలియాకు సెమీస్‌లో కష్టాలు ఎదురయ్యే ఛాన్సు ఉంది. సెమీస్‌లో షార్ట్ ఆడేది అనుమానమే అని కెప్టెన్ స్మిత్ పేర్కొన్నాడు. అతను ఇబ్బందిపడుతున్నాడని, సరిగా కదలేకపోతున్నాడని, అతను త్వరగా రికవరీ కావడం కష్టమే అన్నాడు. అయితే షార్ట్ స్థానంలో మరో భారీ హిట్టర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌కు అవకాశం ఇచ్చే ఆలోచనలో ఆస్ట్రేలియా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల లంకతో జరిగిన వన్డే సిరీస్‌లో అతను విఫలం అయ్యాడు. ఆల్‌రౌండర్ ఆరన్ హార్డీ ని కూడా తుది జట్టులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి.సెమీస్‌లో ఇండియా లేదా న్యూజిలాండ్‌తో ఆస్ట్రేలియా ఆడే ఛాన్సు ఉన్నది. ఇండియాతో అయితే మంగళవారం దుబాయ్‌లో, కివీస్‌తో అయితే బుధవారం లాహోర్‌లో ఆ మ్యాచ్‌లు ఉంటాయి. ఆదివారం కివీస్‌తో జరిగే మ్యాచ్ తర్వాతే దీనిపై క్లారిటీ వస్తుంది. గ్రూపు బీ నుంచి ఆస్ట్రేలియా ప్రస్తుతం లీడింగ్‌లో ఉన్నా.. ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా నెగ్గితే అప్పుడు ఆ గ్రూపు స్థానాలు మారుతాయి. ఒకవేళ ఇంగ్లండ్ భారీ తేడాతో గెలిస్తే, అప్పుడు ఆఫ్ఘనిస్తాన్ రెండో స్థానానికి వెళ్లే ఛాన్సు ఉన్నది.

## చాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంగ్లండ్ ఔట్.. కెప్టెన్సీకి బట్లర్ గుడ్‌బై

కరాచీ: ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్సీకి జోస్ బట్లర్ గుడ్‌బై చెప్పాడు. ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో శనివారం దక్షిణాఫ్రికాతో మ్యాచ్ తన కెప్టెన్సీలో చివరి మ్యాచ్ అంటూ ప్రకటించాడు. మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్లలో ఒకటిగా బరిలోకి దిగిన ఇంగ్లండ్ వరుస ఓటములతో లీగ్ దశలోనే వెనుదిరిగింది. ఈ నేపథ్యంలో జట్టు ఓటమికి బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు బట్లర్ ప్రకటించాడు.శుక్రవారం జరిగిన మీడియా భేటీలో బట్లర్ మాట్లాడుతూ 'ఇంగ్లండ్ కెప్టెన్సీ నుంచి నేను వైదొలుగుతున్నాను. జట్టుతో పాటు నాకు ఇది సరైన సమయమని భావిస్తున్నాను. చాలా క్లియర్‌గా ఉంది. టోర్నీ అనేది ముఖ్యం. వరుసగా రెండు ఓటములతో టోర్నీ నుంచి వైదొలిగాం. గత కొన్ని సిరీస్‌ల నుంచి జట్టు ప్రదర్శన సరిగ్గాలేదు. నా కెప్టెన్సీకి ఇక్కడితో ముగింపు పడింది. ఇది ఒక రకంగా అవమానకరం' అని అన్నాడు.



# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. ఎలా తింటే మంచిది?




బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైట్‌రీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. “అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.” బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె , ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. “ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!” బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. “అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.” 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. “పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!” 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. “పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! “ 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా–కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది.ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. “మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!” గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి.కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి.స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.తగినంత నీరు తాగండి.ఒత్తిడిని తగ్గించుకోండి.పరిసరాలను చల్లగా ఉంచండి.కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. “ నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?” కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.

# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?



పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. “సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?” మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80–90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. “రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!” జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!” తేడాలు – లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. “ బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?” జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. “జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి.” జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. “జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి” ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి










# సూర్య 'రెట్రో'.. 'సితార' పెద్ద ప్లానే..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హైలీ యాంటిసిపేటరీ మూవీ రెట్రోతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తోంది. 2డీ ఎంటర్టైన్మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ గ్రాండ్ గా రూపొందిస్తున్నాయి. యాక్షన్, రొమాన్స్, ఎమోషనల్ అంశాలతో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందుతున్న రెట్రో సినిమా నుంచి ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అదే సమయంలో మూవీని సమ్మర్ కానుకగా మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ గా విడుదల చేయనున్నామని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. అయితే రెట్రో తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ సొంతం చేసుకుంది. ఆ విషయాన్ని ఇటీవల నిర్మాత నాగవంశీ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. తాము అద్భుతాలు సృష్టించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెట్రో రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దాంతోపాటు సూర్య వైల్డ్ పోస్టర్ ను రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు విషయం వైరల్ గా మారగా.. సితార దూకుడు ఓ రేంజ్ లో ఉందని అంతా కొనియాడుతున్నారు. అదే సమయంలో సూర్యకు ప్రీ డెబ్యూ గిఫ్ట్ ఇచ్చేందుకు నాగవంశీ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. సితార బ్యానర్ పై సూర్య త్వరలోనే డైరెక్ట్ తెలుగు మూవీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న సూర్యకు ఇప్పుడు నాగవంశీ గిఫ్ట్ ఇవ్వనున్నారని చెబుతున్నారు. అయితే నాగవంశీ.. తెలుగులో గ్రాండ్ గా చిత్రాలను రిలీజ్ చేస్తుంటారు. కోలీవుడ్ స్టార్ హీరో లియో మూవీని భారీగా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన విధంగా ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే సూర్యకు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉంది. కానీ రీసెంట్ గా కంగువా మూవీతో అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆయన రెట్రోపై ఆశలు పెట్టుకున్నారు. మంచి హిట్ కొట్టాలని చేస్తున్నారు. అదే సమయంలో తమ బ్యానర్ పై డైరెక్ట్ ఫస్ట్ తెలుగు మూవీ చేయనున్న సూర్యకు రెట్రోతో అడ్వాన్స్ గా హిట్ ఇవ్వాలని చేస్తోంది. రెట్రో విజయం సాధిస్తే.. ఆయన తొలి తెలుగు మూవీకి మంచి ఉపయోగమవుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఢిల్లీ నుంచి కాకినాడ తీరానికి చేరుతారా?

ఆర్సీ 16 షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతోంది. క్రికెట్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. రామ్ చరణ్ సహా ప్రధాన తారాగణమంతా షూట్ లో పాల్గొంటున్నారు. ఈ వారం తో ఈ షెడ్యూల్ పూర్తవుతుంది. తదుపరి షెడ్యూల్ రాజధాని ఢిల్లీలో మొదలవుతుంది. అక్కడ రెజ్లింగ్ కుస్తీ పోటీలకు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరిస్తారని తెలుస్తోంది. ఇందులో చరణ్ సహా ప్రధాన తారాగణమంతా పాల్గొంటుంది. అక్కడ కొన్ని రోజుల పాటు నిరవధికంగా షూటింగ్ చేస్తారని సమాచారం. కుస్తీకి సంబంధించిన సన్నివేశాలకు ఢిల్లీకి సంబంధం ఉండటంతోనే బుచ్చిబాబు ప్రత్యేకంగా ప్లాన్ చేసి ఢిల్లీకి వెళ్తున్నాడు. అయితే ఇదే షెడ్యూల్ లో భాగంగా ఆ సన్ని వేశాలకు కంటున్యూటీగా కాకినాడలో కూడా మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. కాకినాడలో ఉప్పాడ బీచ్ సమీపంలో ఈ సన్నివేశాలకు సంబంధించి షూట్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిసింది. కాకినాడకు సంబంధించిన సన్నివేశాలు ఫ్లాష్ బ్యాక్ లో వస్తాయని మేకర్స్ నుంచి లీకులందుతున్నాయి. అవి ఎంతో సాహసోపేతంగా ఉంటాయని వినిపిస్తుంది. మొత్తానికి బుచ్చిబాబు




తన స్థానిక ప్రాంతమైన కాకినాడ ఉప్పాడను మరో సారి తన సినిమాలో హైలైట్ చేయడం విశేషం. తొలి చిత్రం 'ఉప్పెన'లో చాలా భాగం షూటింగ్ ఉప్పాడ సమీపంలోనే చేసారు. ఆసినిమా మంచి విజయం సాధించింది. మళ్లీ ఇప్పుడు రెండవ సినిమా విషయంలోనూ బీచ్ నేపథ్యాన్ని ఎంపిక చేసుకుని అదే సెంటిమెంట్ ని రిపీట్ చేస్తున్నాడు. ఈ సినిమా విషయంలో చరణ్ అండ్ కో కాన్ఫిడెంట్ గా ఉన్న సంగతి తెలిసిందే.

# చిరూ కోసం వైజాగ్ పార్క్ హోటల్ లో అనిల్ మకాం



రాజమౌళి తర్వాత టాలీవుడ్ లో ఫ్లాప్ లేని డైరెక్టర్ గా అనిల్ రావిపూడి పేరు సంపాదించుకున్నాడు. ఇప్పటివరకు ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలన్నీ సూపర్ హిట్లే. కమర్షియల్ డైరెక్టర్ గా సక్సెస్ అయిన అనిల్ రావిపూడి ప్రతీ సినిమా కథను మొదలుపెట్టే ముందు ఓ విషయాన్ని సెంటిమెంట్ గా భావిస్తాడట. తన ప్రతీ సినిమా స్క్రిప్ట్ ను అనిల్ వైజాగ్ లోనే రాసుకుంటాడట. తనకు వైజాగ్ కు ఎంతో అనుబంధముందని, అందుకే ప్రతీ కథ కోసం వైజాగ్ లోనే మకాం వేస్తానని చెప్పిన అనిల్, స్క్రిప్ట్ పూర్తయ్యాక సింహాచలం అప్పన్న స్వామి, సంపత్ వినాయక స్వామి దగ్గర స్క్రిప్ట్ పెట్టి పూజ చేయించి వారి ఆశీస్సులతోనే సినిమాను మొదలుపెడతానని గతంలో చాలా సార్లు చెప్పాడు. ఇప్పటివరకు తాను తీసిన ప్రతీ సినిమా స్క్రిప్ట్ వైజాగ్ లోనే పుట్టిందని, ప్రతీ సినిమా తనకు బ్లాక్ బస్టర్ ను అందించి తనని సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ని చేసిందని చెప్పిన అనిల్ ఇప్పుడు మరోసారి వైజాగ్ లో మకాం వేశాడు. రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ తర్వాత అనిల్, మెగాస్టార్ చిరంజీవితో నెక్ట్స్ మూవీని చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే వైజాగ్ వెళ్లిన అనిల్ పార్క్ హోటల్ లో ఇవాళ్టి నుంచి మెగాస్టార్ సినిమా కోసం స్క్రిప్ట్ ను రెడీ చేసే పనిలో ఉండనున్నాడు. త్వరలోనే స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసి మూడు నాలుగు వారాల్లో చిరంజీవికి ఫైనల్ నెరేషన్ ఇవ్వనున్నట్టు అనిల్ ఆల్రెడీ చెప్పాడు. చిరంజీవితో తాను చేయబోయే సినిమా అందరి అంచనాలను అందుకునేలా ఉంటుందని అనిల్ చెప్పాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ ఫోకస్ మొత్తం అనిల్ రావిపూడి పైనే ఉంది. ఇప్పటికే వెంకీ, బాలయ్యతో మంచి ఎంటర్టైనర్ మూవీస్ చేసిన అనిల్, చిరూ కామెడీ టైమింగ్ ను వాడుకుని ఎలాంటి కామెడీని పండిస్తాడో అని చూడ్డానికి అందరూ వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాను నెక్ట్స్ ఇయర్ సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా తెరకెక్కనుంది.



# బాబోయ్ సామ్ 110 కేజీలు ఎత్తేసింది!

హీరోయిన్స్ సుకుమారంగా ఉంటారు, వారు ఎక్కువ సమయం ఎండలో ఉండలేరు, ఎక్కువ బరువు మోయలేరు, ఎక్కువ కష్టపడలేరు అనుకుంటారు. కానీ హీరోలతో సమానంగా వర్కౌట్స్ చేస్తారు అనే విషయం గతంలోనే చాలా సార్లు వెల్లడి అయింది. హీరోయిన్స్ స్లిమ్‌గా ఫిట్‌గా అందంగా ఉండటం కోసం హీరోలకు ఏమాత్రం తగ్గకుండా వర్కౌట్స్ చేస్తారు. ముఖ్యంగా సమంత వంటి స్టార్ హీరోయిన్స్ ప్రతి రోజు గంటల తరబడి జిమ్‌లో వర్కౌట్‌లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా సమంత చేసిన ఒక ఫీట్ సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. సమంత వంటి బక్క పలుచని అమ్మాయి 110 కేజీల బరువు ఎత్తడం మామూలు విషయం కాదు. ంశ్రీబనీ ఖీవజీట - ఢిల్లీ నుంచి కాకినాడ తీరానికి చేరుతారా? సాధారణంగా చేతులతో వెయిట్ లిఫ్ట్ చేస్తారు. అది కండలు రావడానికి ఉపయోగపడుతుంది. కానీ బాడీ మొత్తం ఫిట్‌గా ఉండాలంటే రకరకాలుగా వర్కౌట్స్ చేయాల్సి ఉంటుంది. తాజాగా సమంత తన హిప్‌తో బరువును ఎత్తింది. చేతులు, కాళ్ల మీద కూర్చుని పొట్ట, నడుము భాగంతో బరువు ఎత్తి అందరిని సర్‌ప్రైజ్ చేసింది. సమంత అలా పది ఇరవై కేజీల బరువు ఎత్తలేదు. ఏకంగా 110 కేజీల బరువు సునాయాసంగా ఎత్తింది. అంత బరువైన వెయిట్ లిఫ్ట్‌ను ఎలా ఎత్తారు అంటూ నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత చాలా ఫిట్‌గా ఉంటారు. ఆమె రెగ్యులర్‌గా గంటల తరబడి ఫిట్‌నెస్ కోసం వర్కౌట్‌లు చేస్తూ ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా బాలీవుడ్‌కి పరిమితం అయిన సమంత కోలీవుడ్, టాలీవుడ్ సినిమాల్లో ఎప్పుడు నటిస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలీవుడ్ సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లను సైతం ఈమె చేస్తుందనే విషయం తెల్సిందే. నాగ చైతన్యతో విడాకుల తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కి మారే ఆలోచనలో సమంత ఉంది అనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి అక్కడే సినిమాలు, సిరీస్‌లు చేస్తుంది కనుక కచ్చితంగా బాలీవుడ్‌లోనే ఈమె సినిమాలు చేస్తుందేమో అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు సైతం వ్యక్తం చేస్తున్నారు. సమంత టాలీవుడ్‌లో నటించేందుకు ఓకే చెప్తే ఇప్పటికీ వరుసగా సినిమా ఆఫర్లు వస్తాయి. ఫ్యామిలీ మ్యాన్ కొత్త సీజన్‌లో సమంత నటిస్తుందా అనే విషయమై అంతా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కొత్త సీజన్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి సమంత ఉందా అనే చర్చ మొదలైంది. ఫ్యామిలీ మ్యాన్ కాకుండా మరో వెబ్ సిరీస్‌లో సమంత నటిస్తుంది. ఆ వెబ్ సిరీస్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సిటాడెల్ కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సమంత ముందు ముందు మరిన్ని వెబ్ సిరీస్‌లను చేయాలనే ఆసక్తిని కనబర్చుతుందని సమాచారం అందుతోంది. సమంత బాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే సామ్ సినిమా అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**